## క్లుప్తంగా

### ఆలయ ధర్మకర్తల మండలికి దరఖాస్తుల ఆహ్వానం

నడిగూడెం : మండల పరిధిలోని శ్రీ రంగనాయకస్వామి, శ్రీకోదండరామస్వామి ఆలయాల ధర్మకర్తల మండలి నియామకానికి దేవాదాయ, ధర్మాదాయ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు దేవాదాయ శాఖ మండల ఇన్‌చార్జ్ కార్య నిర్వాహణాధికారి టి.వి.చలపతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు 20 రోజులలోపు దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ నల్లగొండ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

### దరఖాస్తు చేసుకోవాలి

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో శాస్త్రీయ పద్ధతిలో తేనేటీగల పెంపకం, సేంద్రియ వ్యవసాయంపై వ్యవసాయ విస్తరణ యాజమాన్య సంస్థ, వ్యవసాయ శాఖ సహకారంతో మార్చి నెల మూడో వారంలో ఆరు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు కేవీకే ఇన్‌చార్జ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి.నరేష్ బుధవారం తెలిపారు. శిక్షణలో ఉచిత భోజన వసతి సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణకు 22 నుంచి 45 సంవత్సరాల వయస్సు ఉండి కనీసం 10వ తరగతి చదివి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆసక్తి గల వారు ఉద్యాన శాస్త్రవేత్త సీహెచ్.నరేష్ సెల్ 9603268682, కిరణ్ మృత్తిక శాస్త్రవేత్త సెల్ 7893989055 లను సంప్రదించాలని కోరారు.

### విద్యార్థులకు క్రీడా పోటీలు



క్రీడా పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులు

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణంలోని ఎస్సార్ ప్రైమ్ స్కూల్‌లో బుధవారం ఖేలో ఇండియా రైజింగ్ టాలెంట్ ఐడెంటిఫికేషన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సీనియర్ కోచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విద్యార్థులకు ఇటువంటి క్రీడా పోటీలు నిర్వహించడంతో వారు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉందన్నారు. అనంతరం సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నామా నర్సింహారావు మాట్లాడుతూ.. ఈ పోటీల్లో సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సార్ ప్రైమ్ స్కూల్ జోనల్ ఇన్‌చార్జి రణధీర్, ప్రిన్సిపాల్ మునీర్, ఏఓ రఫీ, పీఈటీలు సతీష్, సైదులు, ప్రేమ్, స్వరూప్, లక్ష్మణ్‌కుమారి, సైదాబి, శ్రావణి, సురేష్‌కుమార్, ఆంజనేయులు, మస్తాన్, శివప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### సీసీరోడ్డు పనులు ప్రారంభం

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు గ్రామంలో మంత్రి ఉత్తమ్ సహకారంతో ఉపాధి హామీ పథకం నుంచి మంజూరైన రూ.10 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం స్థానిక నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో కటికం జోగయ్య ఫౌండేషన్ చైర్మన్ ఖడ్గం వేణు, మాజీ సర్పంచ్ సుందరి నాగేశ్వరరావు, అల్లుబెల్లి రవీందర్ రెడ్డి, ఏడుపాల సత్యనారాయణరెడ్డి, నక్క మట్టయ్య, కోడి మల్లయ్య, ఆవుల నాగయ్య, సైదులు, గురుస్వామి, సుధాకర్, దేవిరెడ్డి వెంకటేశ్వర్లు, శంబిరెడ్డి, రామనాథం, కృష్ణయ్య, సుదర్శన్, హుస్సేన్, వెంకన్న, వేణు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా ఇసుక అక్రమ దందా

- పాలేరు వాగు నుంచి రాత్రింబవళ్లు రవాణా చేస్తున్న దళారులు
- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న రెవెన్యూ, పోలీస్ అధికారులు
- ఇటీవల అభివృద్ధి పనుల పేరుతో అనుమతులు పొంది తన ఇంటి పనులకు తరలించిన ఓ అధికారి



పాలేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్

అనంతగిరి : మండలంలో ఇసుక దందా జోరుగా సాగుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు ఇసుక తరలిస్తున్నారు. చనుపల్లి, పాలారం, కిష్టాపురం, గోండ్రియాల, కొత్తగూడెం గ్రామాలను ఆనుకుని పాలేరు వాగు ప్రవహిస్తోంది. అయితే ఎండలు తీవ్రం కావడంతో పాలేరు వాగులో నీరు లేక భారీ స్థాయిలో ఇసుక మేటలు వేసింది. దీంతో మేటలు వేసిన ఇసుకపై గోండ్రియాల గ్రామానికి చెందిన ఓ ఇసుక దళారీ కన్ను పడింది. ఇదే అదునుగా భావించిన సదరు దళారీ సుమారు ఎనిమిది ట్రాక్టర్లు, ఒక టిప్పర్‌తో రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఇసుకను అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నాడని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా కంచె చేను మేసిందన్న చందంగా మండల పరిషత్ ఉన్నతాధికారి సైతం ఇసుకను తమ ఇంటి అవసరాలకు అక్రమంగా తరలించాడని సమాచారం.

**సీసీ డ్రెయినేజీ పనుల పేరుతో..**

కాగా, కోదాడలోని 18వ వార్డులో జరుగుతున్న సీసీ డ్రెయినేజీ పనుల పేరుతో అనంతగిరి తహసీల్దార్ కార్యాలయంలో ఇసుక అనుమతులు పొందారు. అయితే ఇతర కాంట్రాక్టర్లకు తహసీల్దార్ కార్యాలయం నుంచి ఇసుక అనుమతులు రావాలంటే కనీసం మూడు రోజులు వేచి చూడాలి. కానీ కార్యాలయానికి వచ్చింది మండల పరిషత్ ఉన్నతాధికారి కావడంతో ఒక్క గంటలోనే అనుమతులు లభించినట్లు విశ్వసనీయ సమాచారం. ప్రభుత్వ అభివృద్ధి పనులైన సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, పాఠశాలలో వంటగదుల నిర్మాణం వంటి వాటికి ఇసుక అనుమతులను గత కొన్ని సంవత్సరాలుగా ఇసుక వ్యాపారం చేస్తున్న దళారీలు పొందడం గమనార్హం. అనుమతులు పొందిన ఇసుక దళారీలు ఇష్టానుసారంగా ఇసుకను కోదాడ, పరిసర ప్రాంతాల గ్రామాలలో అక్రమంగా విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. భారీగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నప్పటికీ ఏ ఒక్క అధికారి కూడా అటువైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. దీంతో కొత్తగూడెం గ్రామంలో నిరంతరం ట్రాక్టర్లు తిరుగుతుండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం ఎటునుండి పొంచి వస్తుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ విషయంపై తహసీల్దార్‌ను వివరణ కోరగా ఇసుక అక్రమ రవాణాపై రికార్డులు పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# గ్రామదేవతల ఆశీస్సులు ఉండాలి

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి



కొత్తగోల్‌తండాలో బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

అనంతగిరి : ప్రజలపై గ్రామ దేవతల ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. బుధవారం అనంతగిరి మండలంలోని కొత్త గోల్‌తండాలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠ వార్షికోత్సవానికి ఆమె హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యేను వార్షికోత్సవం నిర్వాహకులు సన్మానించారు. తదనంతరం అమీనాబాద్‌లో ఎస్‌డీఎఫ్ నిధులు రూ 2.20 లక్షలతో చేపట్టిన బోరుబావి ఏర్పాటు పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కరుణాకర్‌రెడ్డి దంపతులు ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని తమ ఇంటికి ఆహ్వానించి తమ ఇంటి ఆడబిడ్డగా చీరసారె అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పీటీసీ ధనలక్ష్మి, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాణోతు బాబునాయక్, గుర్రం వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునుకుల గోపాల్‌రెడ్డి, బుర్ర పుల్లారెడ్డి, బుర్ర నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ నాగుల్‌మీరా, కిరణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు ఐక్యతతో పనిచేయాలి

- కలెక్టర్ ఎస్. వెంకటరావు



డైరీ ఆవిష్కరిస్తున్న కలెక్టర్, తదితరులు

దురాజ్‌పల్లి : ఉద్యోగులు ఐక్యతగా విధులను బాధ్యతాయుతంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ ఎస్. వెంకటరావు అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో టీఎన్‌జీఓ డైరీ, క్యాలెండర్‌లను అదనపు కలెక్టర్ బీఎస్ లతతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో తనవంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లాకు అవార్డులు రావడంలో ఉద్యోగుల పాత్ర ఎంతో ఉందని అన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కే జానిమియా, కార్యదర్శి దున్న శ్యామ్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ‘భక్త చింతామణి’ నాటకం ప్రదర్శన



నాటకం ప్రదర్శిస్తున్న కళాకారులు

మేళ్లచెరువు : మహాశివరాత్రి జాతర సందర్భంగా మండల కేంద్రంలోని శివాలయం వద్ద భక్త చింతామణి పద్యనాటకాన్ని కళాకారులు రసవత్తరంగా ప్రదర్శించారు. మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు స్థానిక శ్రీశంభులింగేశ్వరస్వామి నాట్యకళామండలి అధ్యక్షుడు పోశం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల కళాకారులు ఈ పద్యనాటకాన్ని రసవత్తరంగా రక్తికట్టించారు. పల్నాడు జిల్లా రెంటచింతలకు చెందిన ప్రముఖ హార్మోనిస్టు వినాయకరాజు దర్శకత్వంలో సుమారు 5700 పైచిలుకు ప్రదర్శనలు ఇచ్చిన అద్దంకి శ్రీనివాసరావు సుబ్బిశెట్టిగా, అశ్విని చింతామణిగా, షేక్ సైదులు బిళ్వమంగళుడిగా రామిశెట్టి రాంబాబు.. భవానీశంకరుడిగా, పిల్లుట్ల వెంకటేశ్వర్లు దామోదరుడిగా, రాధగా మేడిగం పద్మారెడ్డి, చిత్రగా శాంతిల నటన అలరించింది. కార్యక్రమంలో తెలంగాణ రంగస్థల నాటక సమాజాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు ధర్యారి వెంకటేశ్వర్లు, మూన్యా, ధర్మయ్యగౌడ్, గురుబ్రహ్మచారి, కొండలు, యోగానందరెడ్డి, సాదా వీరమణి, ఆర్కెస్ట్రా రమేష్, ప్రసాద్, ఆచారి, ఎస్‌కె. శిలార్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా మొల్లమాంబ జయంతి



మొల్లమాంబ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న శాలివాహన సంఘం నాయకులు

నేరేడుచర్ల : తెలుగు రామాయణ కావ్య రచయిత మొల్లమాంబ 584వ జయంతిని బుధవారం నేరేడుచర్లలో శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం నాయకులు ప్రేమ్‌కుమార్, సుధాకర్, మహేష్, శ్రీను, రామకృష్ణ, సత్యనారాయణ, ఆనంద్ తదితరులు ఉన్నారు.

# ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం



నేరేడుచర్ల : రేవంత్‌రెడ్డి, ఉతమ్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు



కోదాడఅర్బన్ : రేవంత్‌రెడ్డి, ఉత్తమ్, పద్మావతి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఆర్యవైశ్యులు

కోదాడఅర్బన్ : ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం పట్ల కోదాడ పట్టణ ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం కోదాడ పట్టణంలోని ఆర్యవైశ్య భవన్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వంగవీటి రామారావు, తెల్లాకుల వెంకటేశ్వర్లు, ఇమ్మడి రమేష్, పైడిమర్రి నారాయణరావు, ఓరుగంటి ప్రభాకర్, రాయజూరి వెంకటనారాయణ, యాదా సుధాకర్, పందిరి సత్యనారాయణ, జగిని ప్రసాద్, గాధంశెట్టి శ్రీను, కుక్కడపు బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్పొరేషన్ ఏర్పాటుతో పేద ఆర్యవైశ్యులకు మేలు జరుగుతుందని అన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.

**బీసీ కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం**

బీసీల అభివృద్ధికి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు దుళిపాల శ్రీనివాస్, గోవిందరావు, వెంకటేశ్వర్లు, నరసింహచారి, క్రాంతికుమార్, వెంకటరమణ, శేఖర్, ఉపేంద్రాచారి అన్నారు.

**రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ చిత్రపటానికి పాలాభిషేకం**

నేరేడుచర్ల : రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం పట్ల హర్షిస్తూ నేరేడుచర్ల పట్టణ, మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం నేరేడుచర్లలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ అధ్యక్షుడు రాచకొండ రాంమోహన్‌రావు, పాల్వాయి రమేష్, వైస్ ఎంపీపీ లక్ష్మీనారాయణ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అలక సరిత, ఆర్యవైశ్య సంఘం మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రాచకొండ విజయలక్ష్మి, కందిబండ వాసంతి, అంజయ్య, శ్రీనివాస్‌రావు, విశ్వనాథం, శ్రీనివాస్‌రావు, సుధాకర్, అరుణకుమారి తదితరులు ఉన్నారు.

### కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

కోదాడఅర్బన్ : ప్రభుత్వం కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోదాడ కాకతీయ కమ్మ సేవా సమితి సభ్యులు కోరారు. బుధవారం కోదాడలో కాకతీయ కమ్మ సేవా సమితి సభ్యులు సమావేశమై మాట్లాడారు. గత ప్రభుత్వాలు కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడంతో కొత్త ప్రభుత్వం తమకు ఏర్పాటు చేస్తుందనే ఆశతో ఎన్నికల్లో తమ కులం కాంగ్రెస్ వైపు మొగ్గు చూపి గెలిపించిందని తెలిపారు. కమ్మ కులంలో దారిద్ర్యరేఖకు దిగువన అనేక మంది దుర్భర జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. కాకతీయ సేవా సంఘం అధ్యక్షుడు పెదనాటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వేమూరి సురేష్, కోశాధికారి పోటు రంగారావు, సామాజిక వర్గ పెద్దలు ముత్తవరపు పాండురంగారావు, రావెళ్ల సీతారామయ్య, మూర్తిమాధవరావు, కనగాల నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

### ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం



స్వామిమాల ధరించిన గౌడ కులస్తులు

గరిడేపల్లి : మండలంలోని కల్మలచెరువులో నూతనంగా నిర్మించిన శ్రీ కంఠమహేశ్వరస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గౌడ కులస్తులు మాలధారణ కార్యక్రమం నిర్వహించారు. 16న విగ్రహాల ప్రతిష్ఠ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహణ కమిటీ సభ్యులు, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నేరేడుచర్ల : అంజలి స్కూల్‌లో స్వపరిపాలన వేడుకలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



గరిడేపల్లి : పరెడ్డిగూడెంలోని ప్రాథమిక పాఠశాలలో.

గరిడేపల్లి మండలంలోని పరెడ్డిగూడెంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, నేరేడుచర్ల మండలం సోమారంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అదేవిధంగా నేరేడుచర్ల పట్టణంలోని అంజలి స్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు.. ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అధికారుల వేషధారణలో ఆకట్టుకున్నారు. – సాక్షి నెట్‌వర్క్

# నేడు ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన

- హాజరుకానున్న స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి



సభా స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

పాలకవీడు : మండలంలోని బెట్టెతండా వద్ద మూసీనదిపై రూ.33.83 కోట్లతో నిర్మించనున్న ఎత్తిపోతల పథకానికి మంత్రులు గురువారం శంకుస్థాపన చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, జెడ్పీటీసీ మాళోతు బుజ్జి మోతీలాల్ తెలిపారు. బుధవారం ఆర్డీఓ శ్రీనివాస్‌తో కలిసి సభా స్థలం, హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీపీ భూక్యా గోపాల్, నాయకులు పాల్గొన్నారు.

### చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

నడిగూడెం : చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సిరిపురం ఎంపీటీసీ సభ్యురాలు శెట్టి జ్యోతి అన్నారు. బుధవారం ఆ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాల ప్రాముఖ్యతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శి ఆర్.సతీష్‌కుమార్, ఏఎన్‌ఎం విజయకుమారి, అంగన్‌వాడీ టీచర్లు వట్టికూటి శ్రీలక్ష్మి, పద్మ, ఆశా కార్యకర్తలు ధనలక్ష్మి, ఉమ, అరుణ పాల్గొన్నారు.

### పైపులైన్ పనులకు శంకుస్థాపన

మోతె : మండలంలోని భళ్లుతండాలో తాగునీటి సమస్య పరిష్కారించేందుకు గాను చేపట్టిన పైపులైన్ నిర్మాణ పనులకు బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, తండావాసులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, నాయకులు ముదిరెడ్డి మధుసుదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కరువు మండలాలను ప్రకటించాలి

మఠంపల్లి : రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడినందున ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించి వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టపల్లి సైదులు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మఠంపల్లి మండలం చౌటపల్లిలో స్థానిక రైతు సంఘం నాయకులతో కలిసి రైతు వీరంరెడ్డి వెంకటరెడ్డికి వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండు నాయక్, బాలునాయక్, జగన్‌మోహన్‌రెడ్డి, పోషనబోయిన హుస్సేన్, వెంకటేశ్వర్లు, రామకృష్ణారెడ్డి, రాము, వెంకటరెడ్డి, పాల్గొన్నారు.